
కాట్రియాలలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి


లక్ష్మాపూర్‌లో బోనం ఎత్తుకున్న పద్మాదేవేందర్‌రెడ్డి

# ఆలోచించి.. ఓటేయండి

- ఆడబిడ్డగా ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- మైనంపల్లికి ఓటేస్తే చిక్కడు.. దొరకడు.
- కాంగ్రెస్‌ది కుర్చీల కొట్లాట
- కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలు తప్పవు
- కర్ణాటక పరిస్థితి ఇక్కడ రావొద్దు
- దేశంలో 24 గంటల కరెంటు ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ
- మెదక్ బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి


బతుకమ్మ ఎత్తుకొని ఊరేగింపుగా వస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డి


వృద్ధురాలిని ఆప్యాయంగా పలుకరిస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట రూరల్, నవంబర్6: ఆడబిడ్డగా మరోసారి ఆదరిస్తే మరింత అభివృద్ధి చేసుకుందామని మెదక్ బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం రామాయంపేట మండలం లక్ష్మాపూర్, బాపనయ్య మోత్కుల తండా, కాట్రియాల, కాట్రియాల తండా, దంతేపల్లి, కిషన్‌తండా, తీన్ నెంబర్ తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం రామాయంపేట మండలం లక్ష్మాపూర్, బాపనయ్య మోత్కుల తండా, కాట్రియాల, కాట్రియాల తండా,దంతేపల్లి, కిషన్ తండా, తీన్‌నెంబర్ తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు బోనాలు, డప్పుచప్పుల్లతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలోచించి.. అభివృద్ధికి ఓటేయాలన్నారు. మైనంపల్లికి ఓటేస్తే చిక్కడు, దొరకడన్నారు. ఆడబిడ్డగా ఆదరించి తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. గతంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన మైనంపల్లి హన్మంతరావు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ప్రజలకు ఏ మేరకు అందుబాటులో ఉన్నాడో ప్రజలు ఆలోచించాలని కోరారు. 13 ఏండ్లపాటు నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలు తెలుసుకోకుండా పత్తాలేకుండా పోయిన మైనంపల్లి తన కొడుకును ఎమ్మెల్యేగా చేసేందుకు ఎత్తుకొని వచ్చాడని ఆరోపించారు. నియోజకవర్గంపై ఎలాంటి అవగాహన లేని వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ కుర్చీల కొట్లాట ఉంటుందని, ఆ పార్టీ చెప్పే మాయమాటలు విని మోసపోవద్దన్నారు. 11 సార్లు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏమి అభివృద్ధి చేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ గెలిస్తే కరెంటు కష్టాలు తప్పవని, కర్ణాటక పరిస్థితి మనకు రావద్దన్నారు. దేశంలో 24 గంటల కరెంటు ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. బీఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం వివిధ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రైతులకు పంట సాగుకు 24 గంటల కరెంటు సరాఫరా చేస్తున్నారని, రైతుబీమా, రైతుబంధు ఇస్తున్నారని తెలిపారు. రామాయంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. 2001లో ఉమ్మడి రామాయంపేట మండలంలో జడ్పీటీసీ సభ్యురాలుగా తనకు రాజకీయ జీవితాన్ని అందించిందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మైలారం శ్యాములు, బోయిన దయాలక్ష్మి, సుభాష్ రాథోడ్, సురేశ్ నాయక్, ఆర్కే మల్లేశం, సడాల శివప్రసాదరావు, ఎంపీటీసీ బుజ్జి, ఎంపీపీ భిక్షపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండారి మహేందర్‌రెడ్డి, కాట్రియాల ఉప సర్పంచ్ కొత్త స్రవంతి, సిద్ధిరాంరెడ్డి, ఇతర నాయకులు మైసాగౌడ్, శ్యాంరెడ్డి, రాజయ్య, దేవేందర్, కొత్త రాజేందర్, మానెగల్ల రామకిష్టయ్య, విజయభాస్కర్‌రెడ్డి, పిట్ల భూలింగం, సిద్ధిరాములు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు 30 సీట్లు కూడా రావు


ఈ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేషం

- సునీతారెడ్డికి కురుమలు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలి
- కురుమల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం


నర్సాపూర్, నవంబర్ 6: కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంత తండ్లాడినా 30 సీట్ల కంటే ఎక్కువ రావని ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం ఎద్దేవా చేశారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కురుమల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చారన్నారు. 2014 తర్వాత భూములు రేట్లు బాగా పెరిగాయని, పంటలు పుష్కలంగా పండుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అందరికంటే కురుమలు ఎక్కువ లబ్ధి పొందారన్నారు. కురుమలు ఆర్థికంగా ఎదగడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గొర్రెలను పంపిణీ చేశారన్నారు. తెలంగాణలో అమలుచేసిన పథకాలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేయడం ఆ ముఖ్యమంత్రులకు సాధ్యపడడం లేదన్నారు. కురుమలు బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డికి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ ఎన్నికల్లో సునీతాలక్ష్మారెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని ఎంపీగా గెలుపించుకుందామన్నారు. కురుమలు సునీతాలక్ష్మారెడ్డికి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### కురుమలకు రాజకీయంగా ప్రాధాన్యం: ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే కురుమలకు రాజకీయంగా మంచి ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ మిగతా రాష్ట్రాల కంటే అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఆత్మహత్యలు ఉండేవని, తెలంగాణ రాష్ట్రంలో క్రమంగా తగ్గిపోయాయని వెల్లడించారు.

### కులవృత్తులకు సీఎం కేసీఆర్ ప్రాధాన్యం: బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

తెలంగాణ ప్రభుత్వంలో కులవృత్తులకు సీఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కురుమల ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో రావడం చాలా సంతోషంగా ఉన్నదని, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ చంద్రాగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అశోక్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు పుష్పా నగేశ్, వైస్ ఎంపీపీ వెంకట నర్సింగరావు, ఎంపీపీ నర్సింహులు, కురుమ సంఘ నాయకులు రవీందర్‌యాదవ్, శ్రీశైలం పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన కురుమలు

# కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకట్లే..

- మూడు గంటల కరెంట్ కావాలా.. 24 గంటల కరెంట్ కావాలా?
- సౌభాగ్యలక్ష్మి పథకంతో ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.3000
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి
- కొప్పోల్‌లో పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఖేడ్ ఎమ్మెల్యే


సమావేశంలో మాట్లాడుతున్న ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, నవంబర్ 6: కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు ఓటేస్తే రాష్ట్రంలో మళ్లీ కటిక చీకట్లు ఏర్పడడం ఖాయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం దక్షిణ కాశీగా పేరుగాంచిన కొప్పోల్ ఉమా సంగమేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మండలంలోని కొత్తపేట, జూకల్, సంగారెడ్డిపేట, వీరోజిపల్లి, పెద్దశంకరంపేట పట్టణంతోపాటు ఉత్తులూర్, శివయపల్లి, రామోజిపల్లి, మాడ్చుట్‌పల్లి, దానంపల్లి, మూసాపేట, భూర్గుపల్లి, మఖ్త లక్ష్మాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నమ్మితే తెలంగాణలో మళ్లీ దళారి రాజ్యం వస్తుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రంగంలోకి దూకి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. మన పక్క రాష్ట్రం కర్ణాటకలో ప్రజలకు మోసం చేసి ఇటీవలే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అక్కడ అప్పుడే కరెంట్ కష్టాలు మొదలయ్యాయన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మన నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఆనుకుని ఉన్న కర్ణాటక సరిహద్దు ప్రాంతంలోని బంధువులను ఎవరిని అడిగినా కాంగ్రెస్ పార్టీ గురించి విమర్శిస్తున్నారన్నారు. 60 ఏండ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరెంటు కష్టాలు తప్పలేదని, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఆడబిడ్డలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3000 సీఎం కేసీఆర్ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, కమ్యునిటీ హాల్స్, పెన్షన్లు, కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు, మరణించిన రైతు కుటుంబానికి రూ.5 లక్షలు, రైతు బంధు పథకం ద్వారా పంట పెట్టుబడి అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే నంబర్‌వన్ సీఎం కేసీఆర్ అని అన్ని రాష్ట్రాల ప్రజలు తెలంగాణ వైపు చూస్తున్నారన్నారు. ఢిల్లీ పీఠాన్ని కదిలించి స్వరాష్ట్రాన్ని సాధించిన అనంతరం తెలంగాణను ఆదుకున్నది సీఎం కేసీఆర్ సారే అన్నారు. ఖేడ్ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో పదేండ్లుగా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి బడుగు. బలహీన వర్గాల వారికి అండగా నిలిచారన్నారు.

### ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..

గత రెండు ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తల కృషితో మంచి మెజార్టీతో గెలిపించారని ఈసారి ఎన్నికల్లో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యకర్తలే నా బలం.. బలగం అని... ఇప్పటి వరకు ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించారని, తనను ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు, వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, మండల రైతుబంధు అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు, మాజీ ఎంపీపీ బాసాడ రాజు, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, సుభాశ్ గౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.